ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి: సీపీఎం


బాలానగర్‌లో జరిగిన సీపీఎం మహాసభలో ప్రసంగిస్తున్న నేతలు

బాలానగర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, మూసీ ప్రక్షాళనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకోవాలిన సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణారావు డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ మండల పరిధిలో ఆదివారం సీపీఎం మండల మహాసభలు ఘనంగా జరిగాయి. మొదట సీనియర్ నాయకుడు చెన్నకేశవులు పార్టీ జెండాను ఆవిష్కరించగా మరో సీనియర్ నాయకుడు వెంకట నర్సయ్య అధ్యక్షతన సభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా సత్యం, కృష్ణారావు మాట్లాడుతూ.. బాలానగర్ శోభనా సెంటర్, శ్రీశ్రీనగర్‌లో పాదాచారుల కోసం ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ బాలానగర్‌లో యథేచ్ఛగా కొనసాగుతున్న డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలను, వినియోగదారులను అరికట్టాలని వారు పోలీసు వారిని కోరారు. అనంతరం మండల నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్, మండల సభ్యులుగా వెంకటనర్సయ్య, కేఎస్ శర్మ, విజయ, శంకర్, మాదవ్, చైతన్య, దీపరాజ్, ఎన్నికయ్యారు. ఈ సభకు నాయకులు జగన్, సుగుణ, భాగ్యలక్ష్మి, భారతి, రాజు, శ్రీధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకరమఠంలో 'సువర్ణభారతి మహోత్సవాలు'


'వేదాంత శ్రవణం' ప్రవచనాన్ని ఆలకిస్తున్న శ్రోతలు

అల్లాపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ మోతీనగర్‌లోని శృంగేరి శారదా శంకరమఠంలో కొన్ని రోజులుగా 'సువర్ణభారతి మహోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 'వేదాంత శ్రవణం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహూతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రవచనాకారులు బ్రహ్మశ్రీ మేడూరి సూర్యనారాయణశర్మ, బ్రహ్మశ్రీ మల్లాది రామనాథ శాస్త్రిల వాక్పటిమకు శ్రోతలు ముగ్ధులై ఆలకించారు. మఠంలో సువర్ణభారతి మహోత్సవాలకు విశేష స్పందన లభిస్తుండటం సంతోషకరమని శంకర మఠం ప్రతినిధి సీఎస్ఆర్ మూర్తి పేర్కొన్నారు.

● నల్లపోచమ్మకు పూజలు



మూసాపేట్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం నిర్వహించిన పూజల్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్, ఎల్లేష్‌యాదవ్, తూము సుధాకర్, వెంకటేష్‌గౌడ్, తూము మనోజ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి)

● ప్రొఫెసర్‌కు అభినందనలు



పాలమూరు విశ్వవిద్యాలయం వీసీగా నియమితులైన జేఎన్‌టీయూ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్‌ను ఆదివారం ఆయన నివాసంలో ఉద్యోగులు కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, అరుణ్, ప్రవీణ్, శ్రీకాంత్, ప్రసన్న తదితరులు ఉన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి)

● పగటిపూటే వెలుగులు



కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో వీధిదీపాలు వెలగక కాలనీలు, బస్తీలు అంధకారంలో ఉండగా.. ఆదివారం కేపీహెచ్‌బీ భువన విజయం గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో పగటిపూట వీధిదీపాలు వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఇదేంటి అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి)

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : కూన


ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్‌ను షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా నిధులు మంజూరు చేయించి, బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే


గురుస్వాముల నుంచి ఆశీర్వాదం అందుకుంటున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నిజాంపేట్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): అయ్యప్పను భక్తితో కొలవడం ద్వారా ఆపదలు తొలుగుతాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శ్రీనివాసనగర్‌లో నిర్వహించిన అయ్యప్పల అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● మరో కార్యక్రమంలో

గత సంవత్సర క్రితం ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్‌కు గురైన ఎలక్ట్రిషియన్ కార్మికుడైన మెదక్ జిల్లా, చేగుంట మండలానికి చెందిన రాజుగౌడ్ కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.

నేడు జోనల్ ఆఫీసులో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ: జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుంది. జీహెచ్ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధిదీపాలు సమస్యలు జడ్సీ డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సమస్యను ఎవరూ పట్టించుకోకపోతే జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

బొటానికల్ గార్డెన్ చెరువులో..

చేపపిల్లలను వదిలిన అధికారులు

గచ్చిబౌలి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): బొటానికల్ గార్డెన్ బోటింగ్ షికారు చేసే చెరువులో వాకర్స్ అసోసియేషన్ గార్డెన్ నిర్వాహకులు సంయుక్తంగా ఆదివారం చేపపిల్లలు వదిలారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చేప పిల్లలను చెరువులో వదలడం వల్ల ఎంతో ఉపయోగం ఉందని, చేపలతో నీరు పరిశుభ్రంగా ఉంటుందని, చేపల ఉత్పత్తి కూడా పెరుగుతుందన్నారు. సందర్శకులు సైతం చేపలను చూసి ఆనందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్డెన్ నిర్వాహకులు, అధికారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు భరత్‌కుమార్‌రెడ్డి, చాంద్‌పాష, బాలకిషన్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకుకూరలపై ఆసక్తి

● రోజూ తినాలంటున్న వైద్యులు


కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో అమ్మకానికి పెట్టిన ఆకుకూరలు


కొనుగోలు చేస్తున్న కస్టమర్లు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఏ ఒక్కటి చూసినా కిలో 50 రూపాయలకు పైమాటే. దీంతో కాయగూరలను కొనేందుకు వచ్చిన కస్టమర్లు బెంబేలెత్తుతున్నారు. కాయగూరల ధరలు పెరగడంతో ఆకుకూరల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వర్షాలు సంవృద్ధిగా కురవడంతో మార్కెట్లో తాజా ఆకు కూరలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటిని తినేందుకు నగరవాసులు ఆసక్తి చూపుతున్నారు. ఆకుకూరల్లో ఆరోగ్యానికి కావలసిన విటమిన్లు, పోషక పదార్థాలు ఎక్కువగా ఉంటాయని, వీటిని తింటే శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు.

వికారాబాద్, శంకర్‌పల్లి, సంగారెడ్డి, మెదక్, తదితర ప్రాంతాల రైతులు తమ పొలాల్లో పండించిన ఆకుకూరలను నగరంలోని బోయినపల్లి, గుడిమల్కాపూర్, కూకట్‌పల్లి, భరత్‌నగర్, కేపీహెచ్‌బీకాలనీ, ఎల్లమ్మబండ, పటాన్‌చెరు, శేరిలింగంపల్లి మెహిదీపట్నం తదితర రైతుబజార్లకు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. తాజా కూరలు లభిస్తుండడంతో ప్రజలు కొనుగోలుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. మార్కెట్‌లో తోటకూర, పాలకూర, గోంగూర, పుదీన, కరివేపాకు, బచ్చలికూర, మెంతీ, పొన్నగంటికూర, మునగాకు, సోయాకు, క్యాబేజీ, చుక్కకూర మరెన్నో రకాల ఆకుకూరలు లభిస్తాయి.



ఆహారంలో ఆకుకూరలు తప్పనిసరి

మనం తీసుకునే ఆహారంలో ఆకుకూరలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆకుకూరల్లో పోషక పదార్థాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. వీటి ద్వారా శరీరానికి కావాల్సిన యాంటి ఆక్సిడెంట్లు, పోషకాలు అందుతాయని అంటున్నారు. శరీర పెరుగుదల, చక్కని ఆరోగ్యానికి చాలా ఉపకరిస్తాయని, వీటిలో ఖనిజ పోషకాలు ఉంటాయని, ఇనుము లోపం కారణంగా వచ్చే అనీమియా నివారణకు ఇవి దోహదపడతాయని వివరించారు.

ఆకుకూరల్లో ఉండే పోషకాలు

పాలకూరలో ఇనుము, కాల్షియం, ఉండి ఎముకల పటుత్వానికి దోహదపడుతుంది. 100గ్రా. పాలకూరలో 28 మిల్లి గ్రా. విటమిన్ సీ ఉంటుంది. శరీరానికి కావలసిన ఐరన్ కూడా దీని ద్వారా అందుతుంది. తోటకూర వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి, గాయాలు మానడానికి, కాన్సర్ బారి నుంచి కాపాడడానికి ఉపయోగపడుతుంది. బచ్చలికూరను తీసుకోవడం వలన శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. గోంగూరతో గుండెకు బలం చేకూరుతుంది. దంతసమస్యలు, కడుపులో పురుగుల వంటి సమస్యలు తొలగిపోతాయి. పూదీన రక్తాన్ని శుద్ధి చేయడంలో సహకరిస్తుంది. మెంతికూరతో మూత్రాశయంలో రాళ్లు, మధుమేహానికి సంబంధించిన సమస్యలు దరి చేరవు. అస్తమా, అజీర్తి లాంటి సమస్యలున్న వారికి కొత్తిమీర ఎంతో మేలు. పొన్నగంటి కూర కంటికి చాలా మంచిది. శరీరానికి చలువనిస్తుంది. కరివేపాకును ఆహారంతో తీసుకుంటే మధుమేహ నియంత్రణకు, కంటి చూపు మెరుగుపడడానికి దోహదపడుతుంది. రోజూ మనం తీసుకునే ఆహారంలో ఏదో ఒక ఆకుకూర ఉండేలా చూసుకుంటే ఆరోగ్యానికి మంచిది.



రోజూ ఆకుకూరలు తినాలి

పోషకాలు అధికంగా ఉండే సూపర్ ఫుడ్ లిస్టులో ఆకుకూరలు ఉంటాయి. వీటిని ఆహారంలో రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గడం, కంటి సమస్యలు, దీర్ఘకాల వ్యాధులు దూరమవుతాయి. గర్భిణులు తీసుకుంటే రక్తహీనత సమస్యలు దూరమై తల్లికి, బిడ్డకు కావాల్సిన పోషకాలు అందుతాయి.

- డా.శ్రీదేవి, ఆయుర్వేద వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బాలానగర్

ఇంటింటా బీజేపీ సభ్యత్వ నమోదు


సభ్యత్వ నమోదులో భాగంగా అల్లాపూర్ వివేకానందనగర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నేతలు సుదర్శన్ ముదిరాజ్, వెంకటరెడ్డి

అల్లాపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకుడు సీహెచ్ వెంకటరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఓబీసీ మోర్చా కార్యదర్శి గోనెల సుదర్శన్ ముదిరాజ్, మోహన్ గౌడ్, వెంకట్‌రెడ్డి, సిగిరి సుదర్శన్, మురళీమోహన్, సంతోష్, నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్ కొరపాక, వేణు, రాజ్‌కుమార్, నార్లపురం శ్రీనివాస్, మురళి, రాకుర్, మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కైత్లాపూర్ రోడ్డు విస్తరణ ఇంకెప్పుడో?

● అర కిలోమీటరు రోడ్డు కష్టాలు తీరేదెన్నడో ?
● రూ.5.5 కోట్లు నిధులు కేటాయించినా ముందుకు సాగని పనులు
● జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యమే కారణమా?


కైత్లాపూర్ ఇరుకు రోడ్డు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఉంది కూకట్‌పల్లి కైత్లాపూర్ రోడ్డు పరిస్థితి. ఇది 2008 మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగుల రోడ్డు. కానీ రెయిన్ బో విస్టా దాటిన తర్వాత కైత్లాపూర్ విలేజ్‌కి వెళ్లే మార్గం వరకు అర కిలోమీటరు లోపే 24 అడుగుల మేర మాత్రమే రోడ్డు ఉంది. దీంతో ఆ మార్గంలో ఇరువైపులా రోడ్డు డివైడర్ ఉన్నప్పటికీ ఆ కాస్త దూరం మాత్రం వాహనాల రద్దీతో నరకయాతన అనుభవిస్తున్నారు.

● అర కిలోమీటరు అష్టకష్టాలు

మూసాపేట్ అంజనేయనగర్ నుంచి కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్ వరకు 100 అడుగల రోడ్డు ఉంది. మధ్యలో డివైడర్‌తో వాహనాల రాకపోకలకు ప్రస్తుతానికైతే ఎలాంటి ఇబ్బంది లేదు. గతేడాది కొత్తగా కైత్లాపూర్ వద్ద ఆర్వోబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి) అందుబాటులోకి రావడంతో రోజుకు సరాసరిన 2.5 లక్షల వాహనాలు ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. మూసాపేట్ నుంచి వచ్చేటప్పుడు రెయిన్‌బో విస్టా దాటిన తర్వాత కైత్లాపూర్ విలేజ్ వెళ్లే మార్గంలో అర కిలోమీటరు కంటే తక్కువ దూరంలో వరకు 24 అడుగులకు మించి రోడ్డు లేదు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీన్ని విస్తరించాలని అనుకున్నా అప్పట్లో ఐడీఎల్ కంపెనీ స్థలం ఇచ్చేందుకు ముందుకు రాకపోవడంతో పనులను మధ్యలో వదిలేశారు. లీజుకు ఇచ్చిన ఆ స్థలాన్ని 2022 అక్టోబరు 15న ఉదాసీన్ మట్ స్వాధీనం చేసుకున్న తర్వాత అదే ఏడాది అక్టోబరు 22న ప్రహరీ వెనక్కి జరిపేందుకు అనుమతులు ఇవ్వాలని ఎండోమెంట్‌కు దరఖాస్తు చేసుకుంటే ఈ ఏడాది మార్చిలో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉండగా రోడ్డు విస్తరణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రూ.5.5 కోట్లు కేటాయించి, అప్పట్లో టెండర్లు కూడా పిలిచారు. పనుల ప్రారంభమయ్యే దశలో ఓ కాంట్రాక్టు ఏజెన్సీ దీనిపై కేసు వేయడంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. అప్పటి నుంచి కేసును క్లియర్ చేయించడంలో జీహెచ్ఎంసీ అధికారులు తాత్సారం చేస్తుండటం వల్లే ఫైల్ ముందుకు కదలడం లేదన్న విమర్శలు వచ్చాయి. ఇంతలోనే ప్రభుత్వం మారడంతో రోడ్డు విస్తరణ అంశం అటకెక్కింది. దీంతో ఇరుకైన రోడ్డులో రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

● ఉదాసీన్ మఠం నుంచి క్లియర్

గతంలో ఐడీఎల్ పేరుతో నాన్చిన అధికారులు. ఇప్పుడు ఆ స్థలాన్ని ఉదాసీన్ మఠం రోడ్డు విస్తరణ కోసం రెండేళ్ల క్రితమే అప్పగించింది. ప్రహరీ నిర్మాణం కోసం ఎండోమెంట్ అనుమతితో ఆగస్టు 28న రెవెన్యూ, ఎండోమెంట్, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారుల సమక్షంలో ఉదాసీన్ మఠం వైపు ప్రహరీ జరిపేందుకు మార్కింగ్ చేశారు. కానీ ప్రధాన రోడ్డు విస్తరణకు ఉన్న అడ్డంకుల్ని తొలగించకుండా అధికారులు ఎవరికి వారే అన్నట్లు వ్యవహరించడం వల్ల వాహనదారులు ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఈ రోడ్డు సమస్యను జీహెచ్ఎంసీ కమిషనర్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్, ఐఏఎస్‌లు చొరవ తీసుకుంటే సమస్య అంత త్వరగా పరిష్కారం అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.


ఉదాసీన్ మట్ వైపు ప్రహరీ జరిపేందుకు చదునుచేసిన స్థలం

ప్రజా సమస్యలను పరిష్కరిస్తా : కొలన్


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న హన్మంత్‌రెడ్డి

గాజులరామారం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పలు బస్తీల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని మిదులానగర్ వాసులు గతంలో బస్తీలోని సీసీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకురాగా ఆయన ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లి స్పెషల్ నిధుల మంజూరి చేయించి, నూతన సీసీ రోడ్లను ఆదివారం కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, వెంకటేష్, శ్రీధర్, గఫర్, అమీర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి.

టమాట	రూ.39	ఉల్లిగడ్డ	రూ.50
వంకాయ	రూ.35	మామిడికాయ	రూ.15-20
బెండకాయ	రూ.55	అరటికాయ	రూ.8-9
పచ్చిమిర్చి	రూ.40	చామగడ్డ	రూ.45
బజ్జి మిర్చి	రూ.75	ముల్లంగి	రూ.4-5
కాకరకాయ	రూ.38	చిలగడదుంప	రూ.28
బీరకాయ	రూ.55	గుమ్మడికాయ	రూ.15
క్యాబేజీ	రూ.26	నిమ్మకాయలు	రూ.50-60
బీన్స్	రూ.125	మునగకాయలు	రూ.8-10
క్యారెట్	రూ.41	బొప్పాయి	రూ.40
గోబిపువ్వు	రూ.23	పుట్టగొడుగులు	రూ.40
దొండకాయ	రూ.28	ఎండుమిర్చి	రూ.220
చిక్కుడుకాయ	రూ.70	అల్లం	రూ.160
గోరుచిక్కుడు	రూ.35	వెల్లుల్లి	రూ.380
బీట్‌రూట్	రూ.33	చింతపండు	రూ.140
క్యాప్సికం	రూ.75	పండుమిర్చి	రూ.80
ఆలుగడ్డ	రూ.37	ఉసిరి	రూ.80
కీర	రూ.23	కరివేపాకు	రూ.70
దోసకాయ	రూ.35	పర్వల్	రూ.45
సొరకాయ	రూ.25	పల్లికాయ	రూ.65
పొట్లకాయ	రూ.18	లోబా	రూ.45
కంద	రూ.65	ఆ కాకరకాయ	రూ.120
ఉల్లిపొరక	రూ.50		

ఈ ధరలు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



BACHPAN
a play school
Miyapur, Hyderabad, Telangana 500049

పోలీసు అమర వీరులకు జోహార్లు...



GHMC-చందానగర్
టౌన్ ప్లానింగ్ సెక్షన్



పోలీసు అమర వీరులకు జోహార్లు...

ప్రజాస్వామ్య రక్షణే పరమావధిగా,
సమాజ శ్రేయస్సే ఊపిరిగా
శాంతిమయ భావిబారతం కోసం,
నిరంతరం పోరాడి
ప్రాణాలు కోల్పోయిన
పోలీసు అమరవీరులకు
ఇవే మా జోహార్లు.....



నిమ్మల సాయికృష్ణగౌడ్

నిమ్మల ధాత్రినాథ్ గౌడ్
NMG సేవా ట్రస్ట్ చైర్మన్

ఘనంగా డీఎస్ఆర్‌కే ప్రసాద్ పుట్టిన రోజు



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కమ్మసంఘం సభ్యులు

మియాపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ కమ్మ సంఘం గౌరవ అధ్యక్షుడు డీఎస్ఆర్‌కే ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలవడంతో ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రశాంత్‌నగర్‌లోని అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ డీఎస్ఆర్‌కే ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మియాపూర్ కమ్మ సంఘం అడ్వైజర్ మొవ్వా సత్యనారాయణ, కమ్మసంఘం అధ్యక్షుడు లీలా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పరమేష్, కోశాధికారి చౌదరి, సభ్యులు గిరి, కిలారు ప్రసాద్, రవి, ఉమాదేవి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే గాంధీకి కాలనీ సమస్యలను వివరిస్తున్న నవోదయ కాలనీ వాసులు

నవోదయకాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

హైదర్‌నగర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నవోదయ కాలనీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆదివారం కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందించారు. కాలనీలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లలను వేయాలని, డ్రైనేజీ, మంచి నీటి సమస్యలను తీర్చాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామని, అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో సత్యనారాయణ, వాసు, శేఖర్, రవి, వంశీ, సత్యం, భూ పాల్‌రెడ్డి విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి

మియాపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): నేరాలను అదుపు చేయడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని, శాంతి భద్రతల రక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని మియాపూర్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ కోరారు. వారం రోజుల క్రితం మియాపూర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన మియాపూర్ ప్రాంతంలో శాంతి భద్రతలకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపాడు. వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. రోజురోజుకు మియాపూర్ ప్రాంతం విస్తరించడంతో జనాభా అధికంగా పెరగడంతో అందుకు అనుగుణంగా కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల్లో సీసీ కెమెరాలు ఉన్నపట్టికీ ఇంకా పెంచాల్సిన బాధ్యత బస్తీలు, కాలనీ వాసులపై ఉందన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్

ఘనంగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ జన్మదినం


ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు


జెరిపేటి జైపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదర్‌నగర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్ పుట్టిన రోజు సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రూబెన్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉయ్యూరు శ్రీదేవి, యోగేశ్వరి, రామారావు, రాజేష్, మున్నా, రాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

జైపాల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

చందానగర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఏంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జైపాల్ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి జైపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బొటానికల్ గార్డెన్ చెరువులో చేప పిల్లలను వదిలిన అధికారులు

గచ్చిబౌలి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): బొటానికల్ గార్డెన్ బోటింగ్ షీకారు చేసే చెరువులో వాకర్స్ అసోసియేషన్ గార్డెన్ నిర్వాహకులు సంయుక్తంగా ఆదివారం చేపపిల్లలు వదిలారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చేప పిల్లలను చెరువులో వదలడం వల్ల ఎంతో ఉపయోగం ఉందని, చేపలతో నీరు పరిశుభ్రంగా ఉంటుందని, చేపల ఉత్పత్తి కూడా పెరుగుతుందన్నారు. సందర్శకులు సైతం చేపలను చూసి ఆనందిస్తారని తెలిపారు.

కార్యక్రమంలో గార్డెన్ నిర్వాహకులు, అధికారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు భరత్‌కుమార్‌రెడ్డి, చాంద్‌పాష, బాలకిషన్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చెరువులో చేప పిల్లలను వదులుతున్న అధికారులు, వాకర్స్

ఉచిత వైద్య శిబిరం

హైదర్‌నగర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ జయశంకర్ కాలనీలో జయశంకర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో శ్రద్ధ గ్లోబల్ ఆస్పత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు డివై నాయుడు, సౌమ్య, ఉమా, వెంకటకుమారి, విజయ్‌భార్గవ్ పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన అనిల్‌కుమార్‌యాదవ్

గచ్చిబౌలి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారబోయిన అనిల్‌కుమార్ యాదవ్ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు.


స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అనిల్‌కుమార్‌యాదవ్

సమస్యల పరిష్కారానికి కృషి : కొలన్


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి

గాజులరామారం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పలు బస్తీల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని మిదులానగర్ వాసులు గతంలో బస్తీలో ని సీసీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆయ న దృష్టికి తీసుకురాగా ఆయన ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లి స్పెషల్ నిధుల మంజూరు చేయించి, నూతన సీసీ రోడ్లను ఆదివారం కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, వెంకటేష్, శ్రీధర్, గఫర్, అమీర్, అజయ్‌లు పాల్గొన్నారు.

శంకరమఠంలో 'సువర్ణభారతి మహోత్సవాలు'


'వేదాంత శ్రవణం' ప్రవచనాన్ని ఆలకిస్తున్న శ్రోతలు

అల్లాపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ మోతీనగర్‌లోని శృంగేరి శారదా శంకరమఠంలో కొన్ని రోజులుగా 'సువర్ణభారతి మహోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 'వేదాంత శ్రవణం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహూతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రవచనాకారులు బ్రహ్మశ్రీ మేడూరి సూర్యనారాయణశర్మ, బ్రహ్మశ్రీ మల్లాది రామనాథ శాస్త్రిల వాక్పటిమకు శ్రోతలు ముగ్ధులై ఆలకించారు. మఠంలో సువర్ణభారతి మహోత్సవాలకు విశేష స్పందన లభిస్తుండటం సంతోషకరమని శంకర మఠం ప్రతినిధి సీఎస్ఆర్ మూర్తి పేర్కొన్నారు.

దశాబ్దాలుగా ఇదే అవస్థ!

- ఇరుకిరుకు బ్రిడ్జి... శిథిలమవుతున్న నిర్మాణం
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి ప్రత్యక్షసాక్షి ఈ పైప్‌లైన్ రోడ్డు బ్రిడ్జి. ఎప్పుడు కూలిపోతుందో తెలియదు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. గంటల తరబడి పడిగాపులు. దశాబ్దాలు తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాల్సిన ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుండటంతో నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం, ఇచ్చిన హామీలు పట్టించుకోకపోవడంతో జీడిమెట్ల ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ ప్రాంతంలోని పైప్‌లైన్ రోడ్డులో నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ ప్రాంతాల నుంచి సుచిత్రా, అల్వాల్, మేడ్చల్, సికింద్రాబాద్ ప్రాంతాలకు ఈ బ్రిడ్జి దాటి వెళ్లాల్సి ఉంటుంది. ఈ బ్రిడ్జి చిన్నగా ఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గంటల తరబడి వాహనాలు నిలిచిపోతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇటీవల గెలిచిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించామని చెప్పినా ఇప్పటి వరకు ఆచరణలోకి రాకపోవడం విచారకరం. గతంలో బీఆర్ఎస్ హయాంలో బ్రిడ్జి నిర్మించి, మురికి కాలువలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేసి వెళ్లిపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. జీడిమెట్ల పారిశ్రామికవాడ నుంచి నిత్యం ఈ బ్రిడ్జి నాలా ద్వారానే ప్రమాదకరమైన వ్యర్థ రసాయనాలు పారుతుంటాయి. దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా కుత్బుల్లాపూర్ ఇంజనీరింగ్ అధికారుల అలసత్వంతోనే ఈ బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ప్రతిపాదనలు పంపిన అధికారులకు అదే ప్రతిపాదనలు రెట్టింపు అవుతాయని తెలిసి ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పైప్‌లైన్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుని పూర్తిచేసి ప్రజల కష్టాలు తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


ఇరుకైన బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు


బ్రిడ్జి చుట్టుపక్కల పెరిగిన ముళ్లచెట్లు

నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం


పైప్‌లైన్ రోడ్డులోని బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించిన వెంటనే పనులు చేపడతాం. గతంలోనే ప్రతిపాదనలు పంపించడం జరిగింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిధులు కేటాయింపు కాలేదు. త్వరలోనే పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటాం.

– లక్ష్మీగణేష్, ఈఈ; కుత్బుల్లాపూర్ సర్కిల్

ఉచిత వైద్య శిబిరం

హైదర్‌నగర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ జయశంకర్ కాలనీలో జయశంకర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో శ్రద్ధ గ్లోబల్ ఆస్పత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.

● సీఎంతో అవిజే జేమ్స్


సీఎం రేవంత్‌రెడ్డిని దళితసమితి జాతీయ నాయకుడు డాక్టర్ అవిజే జేమ్స్ సీఎం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.
– షాపూర్‌నగర్(ఆంధ్రజ్యోతి)

సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నిక

కుత్బుల్లాపూర్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని ద్వారకానగర్(చింతల్) కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కళ్లెం శ్రీనివాస్ గౌడ్‌ను ఆదివారం కాలనీలోని పోశమ్మ ఆలయం వద్ద కాలనీవాసులు నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాలనీవాసులు తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి, పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి పనులు చేయిస్తామని తెలిపారు. నూతన ప్రెసిడెంట్‌ను తాజా మాజీ ప్రెసిడెంట్ శ్రీనాథ్, స్థానిక నాయకులు జక్కన్నగారి వెంకట్‌రెడ్డి, మల్లేశ్, సాయిలు తదితరులు అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు.


ద్వారకానగర్(చింతల్) కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాస్‌గౌడ్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : కూన


ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్న శ్రీశైలం గౌడ్

షాపూర్‌నగర్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా నిధులు మంజూరు చేయించి, బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో

తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా నియామకమైన కందాడి జోత్స్నా శివారెడ్డి, పీసీసీ కార్మిక విభాగం, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడుగా నియమితుడైన సుదర్శన్ రెడ్డిలను ఆదివారం కూన శ్రీశైలంగౌడ్ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.


జోత్స్నా శివారెడ్డిని సన్మానిస్తున్న కూన శ్రీశైలంగౌడ్

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి: సీపీఎం

బాలానగర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, మూసీ ప్రక్షాళనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకోవాలని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణారావు డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ మండల పరిధిలో ఆదివారం సీపీఎం మండల మహాసభలు ఘనంగా జరిగాయి. మొదట సీనియర్ నాయకుడు చెన్నకేశవులు పార్టీ జెండాను ఆవిష్కరించగా మరో సీనియర్ నాయకుడు వెంకట నర్సయ్య అధ్యక్షతన సభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా సత్యం, కృష్ణారావు మాట్లాడుతూ.. బాలానగర్ శోభనా సెంటర్, శ్రీశ్రీనగర్‌లో పాదాచారుల కోసం ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్, మండల సభ్యులుగా వెంకటనర్సయ్య, కేఎస్ శర్మ, విజయ, శంకర్, మాదవ్, చైతన్య, దీపరాజ్, ఎన్నికయ్యారు. ఈ సభకు నాయకులు జగన్, సుగుణ, భాగ్యలక్ష్మి, భారతి, రాజు, శ్రీధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్వాన్స్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభం


శ్రీనందాక అడ్వాన్స్ సర్జరీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కేటీఆర్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

దుండిగల్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): అడ్వాన్స్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభంగా మారాయని, చికిత్స పొందిన వ్యక్తి వేగం రికవరీ అవుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొంపల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీనందాక అడ్వాన్స్ సర్జరీ సెంటర్‌ను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో అడ్వాన్స్ టెక్నాలజీతో కష్టమైన సర్జరీలు కూడా డాక్టర్లు సులువుగా చేసేందుకు ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రతిపక్షనేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే లు కేపీ వివేకానంద్, మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నాశ్రీశైలం యాదవ్, కార్పొరేటర్లు, వార్డుసభ్యులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రిబ్బన్ కట్ చేస్తున్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల

నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి

మియాపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): నేరాలను అదుపు చేయడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని, శాంతి భద్రతల రక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని మియాపూర్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ కోరారు. వారం రోజుల క్రితం మియాపూర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన మియాపూర్ ప్రాంతంలో శాంతి భద్రతలకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపాడు. వివిధ ప్రాంతా ల్లో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. రోజురోజుకు మియాపూర్ విస్తరించడంతో జనాభా అధికంగా పెరిగిందన్నారు.


వాహనాలు తనిఖీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్

హెల్మెట్ ధరించాలి... ప్రాణాలను కాపాడుకోవాలి

గాజులరామారం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): సృష్టిలో మనిషి ప్రాణం విలువ ఎంతో విలువైందని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని బ్రైట్ కాన్వెంట్ పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ వినోద్ జాదవ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని రంగారెడ్డినగర్‌లో ఐసీఐసీఐ లాంబర్డ్, ట్రాక్స్‌ఎస్ సొసైటీ ఎన్జీఓ సంస్థ, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో రోడ్డుపై హెల్మెట్ లేకుండా వెళుతున్న వాహనదారులకు అవగాహన కల్పించారు. శిరస్త్రానాల సంస్థ ప్రతినిధి ఆరాధన జైన్‌తో కలిసి ఐదువందల వందల హెల్మెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు, వెనుక సీటుల్లో కూర్చున్న వారు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే, వారు పెట్టుకున్న హెల్మెట్ ప్రాణాలు కాపాడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ఆమే షాబేగం, ఉపాధ్యాయులు, ప్రభు, అంబిక, శ్రీదేవి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



హెల్మెట్ ధరించాలని వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న బ్రైట్ కాన్వెంట్ స్కూల్ యాజమాన్యం

రోడ్డుపైనే అడ్డదిడ్డంగా ఆటోల పార్కింగ్

- ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతున్న జనం

షాపూర్‌నగర్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్ నుంచి గాజులరామారం వెళ్లే రోడ్డులో జలమండలి కార్యాలయం ఎదురుగా ఆటోలు రోడ్డుపైనే సర్వీసింగ్, పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం వాటిల్లుతుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో వాహనాలు నిలుపడం, రిపేర్లు చేయడం వల్ల రోడ్డున వచ్చే వాహనదారులు, పాదాచారులు ప్రమాదాలకు గురివ్వడం జరుగుతుంది. పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతున్నా, అవి వచ్చేటప్పుడు పక్కకు పెట్టడం, తరవాత రోడ్డుపైనే నిలుపడం జరుగుతుంది. ట్రాఫిక్ సమస్యలు అరికట్టేందుకు పోలీసులు చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.


రోడ్డుపైన పార్కింగ్ చేసిన ఆటోలు


రోడ్డుపైనే ఆటోలకు రిపేర్

అంధకారంలో హెచ్‌ఏఎల్ కాలనీ

షాపూర్‌నగర్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ హెచ్‌ఏఎల్ కాలనీలో వారం రోజులుగా రాత్రివేళల్లో వీధిలైట్లు వెలగకపోవడంతో కాలనీలో అంధకారం అలుముకుంటోంది. దీంతో రోడ్ల వెంట వెళ్లే వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


హెచ్‌ఏఎల్ కాలనీలో వీధి లైట్లు లేక అలుముకున్న అంధకారం

అయ్యప్పల భిక్షా కార్యక్రమంలో ఎమ్మెల్యే

నిజాంపేట్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): అయ్యప్పను భక్తితో కొలవడం ద్వారా ఆపదలు తొలుగుతాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శ్రీనివాసనగర్‌లో నిర్వహించిన అయ్యప్పల అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


గురు స్వాముల నుంచి ఆశీర్వాదం అందుకుంటున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

మరో కార్యక్రమంలో

గత సంవత్సరం క్రితం ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్‌కు గురైన ఎలక్ట్రీషియన్ కార్మికుడైన మెదక్ జిల్లా, చేగుంట మండలానికి చెందిన రాజుగౌడ్ కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.